సూర్య

17వ వసంతంలోకి

www.suryaa.com

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 23, జూలై 2024 పేజీలు - 8


# జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. విధులలో సమయపాలన పాటించాలని, పనిలో నాణ్యత ఉండాలని అన్నారు. రెగ్యులర్ పనులతో పాటు ప్రభుత్వం ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం చేయవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ముందుగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతే జిల్లా అధికారులు కింది స్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని, పనిలో నాణ్యత ఉండేలా చూడాలని పరిపాలన పట్ల జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, పనివేళల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. సోమవారం 96 ఫిర్యాదులను ప్రజలు సమర్పించారు. ఇందులో రెవిన్యూకు సంబంధించి 53 రాగా తక్కిన 43 వివిధ అంశాలకు సంబంధించినవి ఉన్నాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# వనమహోత్సవం లక్ష్యాలను నెలాఖరుకు పూర్తి చేయాలి

## ప్రజావాణి దరఖాస్తులన్ని 15 రోజులలో పరిష్కరించాలి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళత సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వివిధ అంశాలపై సమీక్షించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ఆయా సంస్థలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడంతో పాటు మంచి మొక్కలు నాటాలని అన్నార. ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణిలో వ చ్చిన ఫిర్యాదులన్నింటిని వచ్చే 15 రోజుల్లో నూటికి నూరుశాతం పరిష్కరించాలని, ఇకపై. ఏ వారం ఫిర్యాదులు ఆ వారమే పరిష్కరించే విధంగా అధికారుల వద్ద ఆ వారిని సంబంధించిన ఫిర్యాదులు మాత్రమే ఉండాలని అన్నారు. రుణమాఫీకి సంబంధించి ఇంకా రుణమాఫీ జమకాని అకౌంట్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య వైద్య రంగాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి-ఎస్-ఐపాస్, టీ ప్రైడ్ కింద పరిశ్రమల ఏర్పాటు, సబ్సిడీపై వాహనాల అనుమతికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించ్చి అనుమతి ఇచ్చారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పోలీస్ గ్రీవెన్స్‌డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

నల్గొండ జిల్లా బ్యూరో

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్ధం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 70 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్త భర్తల మధ్య విబేధాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఫిర్యాదు దారునికి నమ్మకం, భరోసా, కల్పించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# సార్లూ.. జర మమ్మల్ని పట్టించుకోండి

- అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థుల మొర
- వర్షాకాలం వచ్చిందంటే బాధలు వర్ణనాతీతం
- క్లాస్ రూం డైనింగ్ హాల్ డార్మేటర్ అన్నీ ఒకే చోట
- అధికారులు జర ప్రయత్నం చేయండి





భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులు లేని అనాథలైన పిల్లలు చదువుకునే అవకాశానికి దూరం కాకుడదనే సదుద్దేశంతో ప్రభుత్వం 2017లో జిల్లా కేంద్రంలోని భువనగిరిలో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంబించినది. తల్లిదండ్రులను ఇద్దరిని కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యతగా, తల్లి లేద తండ్రిలేని వారికి రెండవ ప్రాధాన్యతగా, పేదవారికి మూడవ ప్రాధాన్యతగా గుర్తించి పిల్లలను అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చేర్చుకుంటారు. మిగతా 2లో

# జాతీయ రోడ్డు రవాణా, రహదారులు శాఖ కార్యదర్శితో సమావేశమైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందనతో కలిసి జాతీయ రోడ్డు రవాణా, రహదారులు శాఖ కార్యదర్శి అనురాగ్‌జైన్‌తో సమావేశమైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా చేపట్టేందుకు స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి త్వరగా టెండర్లు పిలవాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో 16 రాష్ట రహదారులను, జాతీయ రహదారులుగా మార్చే ప్రతిపాదనలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. నల్గొండ బైపాస్ నిర్మాణంపై వారంలో ఎస్ఎఫ్‌సీ ఏర్పాటు చేస్తామని అనురాగ్ జైన్ హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. వీటితోపాటు ఆర్ఆర్ఆర్, 16 జాతీయ రహదారుల అప్ గ్రేడేషన్‌పై ప్రక్రియను ప్రారంభిస్తామని వారు చెప్పడం జరిగింది.

# మెడికల్ ఫార్మసీ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని మీనాక్షి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన లిమ్రా మెడికల్ ఫార్మసీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై. లిమ్రా మెడికల్ ఫార్మసీ షాప్‌ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో చేనేతలకు 2000కోట్లు కేటాయించాలి

## గంజి మురళి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : చేనేత పవర్ లూమ్ కార్మికుల వృత్తిరక్షణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన వృత్తి అయిన వస్త్రోత్పత్తిదారులు సుదీర్ఘకాలంగా చేనేత పరిశ్రమ సంక్షేమం తో పోరాడుతూ అనేక అవస్థలు పడుతున్నదని అన్నారు. వీరికి ప్రత్యామ్నాయ ఉపాధులు లేక ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర త్రిఫ్ట్ ఫండ్ నేతన్న భీమా, లాంటి పథకాలు అమలుకు నోచుకోక తయారు చేసిన వస్త్రాలు మార్కెట్ లేక కోట్లాది రూపాయల వస్త్రాలు నిలువలు గుట్టలుగా పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్లో 2వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్లో కేటాయించి చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని వస్త్రాల నిలువలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని కిరారు. కోట్లాది రూపాయల విలువ కలిగిన వస్త్రాలు రాష్ట్రంలో అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వమే నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించి ఆకలి చావులు ఆత్మహత్యలను నివారించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 8 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. యారన్ సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేసి (చేనేత మిత్ర) కార్మికుల ఖాతాలలో వేయాలని త్రిఫ్ట్ ఫండ్ (పొదుపు పథకం) నిధులు 11 నెలలుగా పెండింగ్లో ఉన్నవి అవి వెంటనే విడుదల చేసి పెండింగు నిధులు అకౌంట్లో జమ చేస్తూ పథకాన్ని కొనసాగించాలని కోరారు. నేతన్న బీమా పథకాన్ని వయసుతో నిమిత్తం లేకుండా చేనేత, పవర్ లూమ్ కార్మికుల అందరికీ బీమా వర్తింపచేయాలని, రాష్ట్రంలో ఉన్న చేనేత పవర్ లూమ్ కార్మికులందరికీ పని కల్పించి కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని చేనేత సహకార సంఘాలకు, చేనేత, పవర్ లూమ్ కార్మికులకు బ్యాంకుల ద్వారా ఇచ్చిన రుణాలన్నీ మాఫీ చేయాలని వారు కోరారు. బతుకమ్మ చీరల తరహాలో జనతా వస్త్రాల కాటన్ చీర ధోతి పేదలకు పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టే ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా చేనేత పవర్ లూమ్ కార్మికులకు వర్క్ షెడ్డు ఇల్లు కలిసే విధంగా ప్రభుత్వం స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు చేనేత పవర్లూమ్ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా నెలకు 6000 రూపాయల పెన్షన్, అంతోదయ కార్డులు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, గడ్డం దశరథ, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సార్లూ...జర మమ్మల్ని పట్టించుకోండి

(మొదటిపేజీ తరువాయి)

6వ తరగతి నుండి 8 వ తరగతి వరకు 100మంది పల్లిలను బడిలో చేర్చుకుని వారికి వసతి, భోజనం, నాణ్యమై విధ్యను అందిస్తారు. కాని భువనగిరి పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ అద్దె భవనం సమస్యలతో కొనసాగుతుంది.బడి మొదలు పెట్టి 8 సంవత్సరాలు అవుతున్న నేటికి స్వంత భవనంలేదు. అందుకు పాలకులు, అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది.విద్యార్థులు అరకొర వసతులతోనే విద్యను అభ్యసించుతున్నారు.అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. ఆడుకోవడం కోసం ఆట స్దలం లేదు, సరిపోను టాయిలెట్స్ లేవు ఎవరికి చెప్పుకోలేక బిక్కు బిక్కు మంటు చదువుకుంటున్నారు. వర్షాకాలం వచ్చింది అంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఉతికిన బట్టలు ఆరవేయాలంటే స్దలం ఉండదు. పండుకునే గదులలోనే ఆరవేసుకోవడం జరుగుతుంది.బట్టలు ఆరకుండ ముక్క వాసన రావడం,రోగాలు వచ్చే ప్రమాదం కలదు. విద్యార్థుల గదుల ప్రక్కనే వాస్ రూంలు,స్నానాల గదులు ఉండడంతో వర్షాకాలంలో సీజనల్ వాధ్యులు వచ్చే అవకాశం కలదు.సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఈ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి ఎప్పుడు విముక్తి కలుగుతుందోనని ఎదురు చూస్తున్నారు.వెంటనే సమస్యల తో కొట్టుమిట్టాడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ లోని సమస్యలను పరిష్కరించాలని కొరుతు బాలల హక్కు పరిరక్షణ సమితి జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రంను ఇచ్చారు.ఈ సందర్బంగా మాటలాడుతు అన్ని వసతులు ఉన్న నూతన భవనంలోకి ఈ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మార్చాలని డిమాండ్ చేసారు.త్వరగా నూతన స్వంత భవనంను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఊరే జగన్ 4వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : స్వర్గీయ ఊరే జగన్ నాలుగో వర్ధంతి సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, బంధువులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు ఊరే పార్వతమ్మ యాదయ్య, ఊరే శ్రీదేవి లక్ష్మణ్ దంపతులు, వెంకటేష్ దంపతు లు, శ్రీనివాస్ దంపతులు, బంధువులు వివిధ పార్టీల నాయకులు మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, కొల్కుల పెల్లి మాజీ సర్పంచ్, మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, రామ్మోహన్, వ్యాపారస్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

## ప్రజా ఉద్యమ నాయకుడు పగిళ్ల సతీష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి అని ప్రజా ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేదని ప్రభుత్వం పై మండిపడ్డారు. మాయ మాటలు చెప్పి మాట ఇచ్చి ఓట్లు వేసుకుని గద్దెనెక్కిన ప్రభుత్వం మొదటగా లక్ష లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. కానీ గ్రామాలలో చాలామందికి రుణమాఫీ జరగడం లేదన్నారు. అనేక నియమ నిబంధనలు రేషన్ కార్డు అని మెలిక పెట్టు చాలా మందికి రుణమాఫీ చేయకుండా పబ్బం గడుపుతున్నారనీ ఎద్దేవా చేశారు. గ్రామీణ రైతులకు 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ లిస్టులో పేర్లు వచ్చినాయి అన్నారు. మిగతా వారికి చాలా మందికి రాకపోవడంతో గ్రామాలలో రైతులు నిరుత్సాహం పడుతున్నారనీ అవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రైతాంగం తరపున బిఆర్ఎస్ ప్రజా పోరాటాలను నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడి నిలబడుతుంది అన్నారు. అందరికీ రుణమాఫీ వర్తించే విధంగా బ్యాంకు మేనేజర్లుకు ప్రభుత్వం తరుపున తగు సూచనలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# గండిని సందర్శించిన అధికారులు

నడిగూడెం, మేజర్న్యూస్ : నడిగూడెం వద్ద గల సాగర్ కాలువ కట్టపై పడిన గండిని సోమవారం ఎస్ఎస్పీ ఉన్నతాధికారులు సందిర్శించారు. తొందర్లోనే గండిని పూర్తి స్దాయిలో మరమ్మతులు చేపట్టి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు సూచన మేరకు కాలువ కట్టపై వాహనాల రాకపోకల నిలిపివేతకు రైతులు సహకరించవలసిందిగా కోరారు.

# 20 వేలు విలువచేసే గంజాయి పట్టివేత

## ఆరుగురు నిందితుల అరెస్టు, పరారీలో మరొకరు

## వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను చిలుకూరు ఎస్ఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డి కోదాడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టుబడ్డ నిందితుల్లో ఐదుగురు స్నేహితులు గంజాయి తాగడానికి అలవాటు పడి గత ఆరు నెలలుగా అక్రమంగా డబ్బులు సంపాదించడం కోసం అదే ఇంకా తాము తాగడం కోసం అలవాటు పడ్డారన్నారు. అందులో భాగంగానే చిలుకూరు మండలంబేతవోలు గ్రామానికి చెందినగుండు గోపి, పెంపహాడ్ మండలం మాసారం గ్రామానికి బొమ్మకంటి గోపిలు రాష్ట్రంలోని ఒక గ్రామంలో బాబా అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుక్కొని వచ్చేవారని తెలిపారు. గత నెల 29న గుండు గోపి, బొమ్మ కంటి గోపీలు బస్సులో ఒడిశాకి వెళ్లి సుమారు రెండున్నర కిలోల గంజాయిని కొనుక్కొని ఈనెల 1వ తేదీన బేతవోలు గ్రామానికి తిరిగి వచ్చారన్నారు. బొమ్మ కంటే గోపి ఒక కేజీ గంజాయిని మిగిలిన గంజాయి గుండు గోపి వద్ద ఉంచుకొని అందులో కొంత అతను తాగేందుకు ఉపయోగించుకొని మిగిలిన కేజీ 80 గ్రాముల గంజాయిని అమ్ముతానని గుండు రాజేష్, బత్తిని వెంకటేష్, పేరం శ్రీకాంతులకు ఫోన్ చేసి సోమవారం ఉదయం అందరూ కలిసి గోపి ఇంటికి రాగా వచ్చిన సమాచారంతో చిలుకూరు పోలీసులు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా బొమ్మ కంటి గోపి పరారీలో ఉన్నాడని తెలిపారు. నిందితులను తట్టుకోవడంలో గ్రామీణ రజిత రెడ్డి, మరియు సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# జీవో నెం. 60ప్రకారం వేతనాలను చెల్లించాలి

## - ఎండి ఇమ్రాన్



భువనగిరి మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్,సెక్యూరిడి గార్డ్స్ కార్మికులకు జీవో నెంబర్.60ప్రకారం వేతనాలను చెల్లించాలని కొరుతు సోమవారం జిల్లా కలెక్టర్ బెన్ షాలోమ్‌కుమరియు ఆసుపత్రి సుపరింటెండెంట్ చిన్న నాయక్‌కు వినతి పత్రంను ఇచ్చారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాటలాడుతు రూ॥15,600 వేతనాలను చెల్లింక పోవడంతో వచ్చె సోమావారం అనగా 29.07.2024 నుండి సమ్మెకు కార్మికులు పోతున్నారని తెల్పారు. రాష్ర వ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి విడుదల చేసిన జీవో ప్రకారం ఆదుకుంటున్నామని కాని భువనగిరి ఏరియా ఆసుపత్రి కార్మికులకు అమలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు.భువనగిరిలో ఉన్న టీవిటీ ఎజెన్సి మాత్రం తన ఇష్టప్రకారం వ్యవహరిస్తున్నారని,ప్రభుత్వం ప్రకారం రూ॥16,600 ఇవ్వకుండ కేవలం రూ॥10వేలు మాత్రమే ఇస్తున్నారని తెల్పారు.పి.ఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని ,పని గంటలు 8 గంటలు అమలు చేయాలని,మూడు సిఫ్టలలో కార్మికులు పని చేయాలని డిమాండ్ చేసారు.ఈ డిమాండ్లను పరిష్కరించని యెడల తేది నాటి నుండి నిరవధిక సమ్మెకు పిలుపునివ్వడం జరుగుతుందని తెల్పారు.ఈ కార్యక్రమములో జిల్ల కార్యవర్గ సభ్యులు శోభన్ బాబు,శానిటేషన్ కార్మికులు రాచకొండ పుష్ప,జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ,సులోచన,కృష్ణవేణి, లలీత, భారతమ్మ, హేమలత,మహేందర్,విజయలక్ష్మి,రేణుక,ఉమారాణి,అండాలు తదితరులు పాల్గోన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అప్పుల బాధతో మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి చింతపల్లి గ్రామానికి చెందిన పేర్ల వెంకటరెడ్డి (51) ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పుల బాధతో తీవ్ర మనోవేదన గురై తన మెకానిక్ షాపులో వైరుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం మృతుని భార్య పేర్ల రాధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చింతపల్లి పోలీసులు తెలిపారు.

# వీ.టి ఎలక్ట్రానిక్ టచ్, మొబైల్స్ షాపులో చోరీ



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని వీ.టి ఎలక్ట్రానిక్స్ టచ్,మొబైల్స్ షాపులో ఆదివారం రాత్రి దొంగలు పడి సుమారుగా రూ။35లక్షల విలువైన ఐ.ఫోన్‌లు,నగదు దొంగలించినట్టు షాపు నిర్వహకుడు నక్కల చీరంజివి యాదవ్ తెల్పారు.ఈ విషయంను పోలీసులకు తెల్పాగ,పోలీసుల క్యూజ్ టిమ్ వివరాలను సేకరించి తొంగలను త్వరలో పట్టుకుంటామని చెప్పినట్టు సమాచారం.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

నాగారం మేజర్ న్యూస్ః మండలంలోని పసునూరు ఆదర్శపాఠశాలను ఎంపిడివో శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్కూలుకు సంబంధించిన 2024-25 అకాడమిక్ ప్లానింగ్, క్యాడర్ స్ట్రెంత్, స్టూడెంట్ అటెండెన్స్, టీచర్ అటెండెన్స్ తరగతి గదులలో ఉపాధ్యాయుల ప్రదర్శన, టాయిలెట్స్, మిడ్ డే మీల్స్ సంబంధించిన కిచెన్ షెడ్ గూర్చి అదేవిధంగా హాస్టల్‌కి సంబంధించిన రికార్డ్స్ తనిఖీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుంట రమేష్ కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# బి.సి. డిక్లరేషన్‌ను వెంటనే చేపట్టాలి

### పిట్టల శ్రీనివాస్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ వెంటనే చేపట్టి బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా పిలుపుమేరకు నల్లగొండ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో గల తాసిల్దార్‌కు రాష్ట్ర ప్రభుత్వం బిసి డిక్లరేషన్ వెంటనే చేపట్టాలని వినతి పత్రం అందజేయడం జరిగింది అందులో భాగంగా నల్లగొండలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గౌస్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఎన్నికల ముందు నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి గారు కామారెడ్డి నియజకవర్గంలో పోటీ చేస్తూ ఒక బి.సి.డిక్లరేషన్‌ను వెనుకబడిన కులాలకు ఉపాది, అన్ని రంగాలలో 42% (23% నుండి 42%) వరకు అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపల బి.సి. డిక్లరేషన్ నూటికి నూరు శాతం సంపూర్ణం చేస్తామని అమలు కానీ హామీలను ప్రజలకు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి 7 నెలల పూర్తి కావస్తున్నా డిక్లరేషన్ చేయకుండా బి.సి. కులస్తులకు ఎలాంటి అవకాశాలు, సౌకర్యాలు, అవసరాలు చూపించకుండా నిద్రమత్తులో ఉన్న ఈ ప్రభుత్వాన్ని బి.జె.పి. - ఓ.బి.సి. మోర్చ ఎప్పుడు బీసీల పక్షాన పోరాడుతూ ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జ్ ఆకారపు రమేష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టి ఏడు నెలలు కావస్తున్న ఇప్పటివరకు అమలు చేద్దామన్న ఆలోచన లేకుండా బీసీలను మోసం చేసిన ముఖ్యమంత్రి గత పది సంవత్సరాలు కేసీఆర్ అలాగే మోసం చేశారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా ఇన్చార్జి ఆకారం రమేష్, జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ హరి, తీరందాసు కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్, గడ్డం మహేష్, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి తిరుమల మహేష్, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి ఆవుల కోటి, ఆవుల మధు, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షులు పబ్బు నరేందర్ గౌడ్, గుండెబోయిన శేఖర్, ఆరూరి శ్రీను, బద్దం సైదులు, మేకల అనిల్, నల్గొండ మండల ప్రధాన కార్యదర్శి చామకూరు మహేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులు సమస్యలు అసెంబ్లీలో ప్రకటించాలి

### దండెంపల్లి సత్తయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య కు కార్మికుల సమస్యలపై ఈ నెల 24న జరిగే అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రస్తావించి కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన పదివేల వేతనం కొరకు బడ్జెట్ కేటాయించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని వినతి పత్రాన్ని మంత్రికి అందజేయమని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పోలే సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో కార్మికులు గత 23 సంవత్సరముల నుండి పనిచేస్తున్నారని వారికి ఎలాంటి భద్రత లేదని వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు విద్యార్థులకు వండి పెట్టే



క్రమంలో బిల్లులు రాకపోయినా ఎన్ని సమస్యలు ఎదురైనా రుచికరమైన భోజనం అందిస్తున్నారని అలాంటి వారికి సకాలంలో బిల్లులు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం బిల్లులను సకాలంలో అందించి కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలని, ప్రోసిడింగ్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులు అందచేయాలని అన్నారు. కార్మికులు పనిచేసే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికులకు ఎలాంటి భద్రత లేదు కాబట్టి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీని ఒక్కొక్క విద్యార్థికి 25 రూపాయలు చొప్పున పెంచాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ జిల్లా ఉపాధ్యక్షులు యాదమ్మ జిల్లా నాయకులు దొడ్డి అండాలు, దండా పుష్పలత, చిత్రం ఇంద్రమ్మ, రొయ్య నిర్మల, పోలే నాగమ్మ, కాసర్ల అలివేలు, పంగరెక్క రూతు, కొండ రాములమ్మ, బోప్పని లక్ష్మమ్మ, పందుల ముత్యాలి, బొజ్జ అలివేలు, మహేశ్వరి, మాణిక్యమ్మ, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### -విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### -విధుల పట్లా ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### -ఎమ్మెల్యే మందుల సామేలు




అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలకు మౌళిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కంచనపల్లి కస్తూర్భాగాంధీ పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో త్రాగు నీరు, మరుగుదొడ్లు, రోడ్డు తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతూన్నామని ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యార్థుల సమస్యల పట్లా స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించి పాఠశాలకు సంబంధిచిన సమస్యలను వేంటనే పరిష్కరించాలని డీఈవోను ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూను క్రమం తప్పకుండా పాటించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులు విధుల పట్లా ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో డీఈవో ప్రశాంత్‌రెడ్డి, జిల్లా సెక్టోరియల్ అఫీసర్ రాధ, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కూమార్, పాఠశాల ఎస్‌వో సరిత, ఎంపీవో ప్రేమలత, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లింగయ్య యాదవ్, పీఏసీస్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చంద్రయ్య పాల్గొన్నారు.

సూర్య



# గ్రామాలలో ఆరోగ్య వాతావరణాన్ని సృష్టించాలి

## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో ఆరోగ్య వాతావరణాన్ని సృష్టించాలి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. సోమవారం మునుగోడులోని తన వ్యక్తి క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో గ్రామాలలో పారిశుద్ధ సమస్యల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎటు చూసినా చెత్తతో నిండి ఉంటుందని, మురుగునీరు నిలువ ఉండడం వల్ల దోమలు ఎక్కువై విష జ్వరాలు ప్రబాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.గ్రామాలని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ అధికారుల మీద ఉందని గుర్తు చేశారు. గ్రామాల్లో మొదట పారిశుద్ధ పనుల పైన దృష్టి పెట్టాలని కోరారు. రేపటినుండి గ్రామాల్లో పారిశుధ్ధంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుతామో గ్రామాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన ఉందన్నారు. గ్రామ మధ్యలో నివాసగృహాల మధ్యలో చెత్త వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ చెత్త వేసినట్లయితే వాటిని వెంటనే తొలగించి గ్రామాల్లో ఆరోగ్య వాతావరణాన్ని సృష్టించాలని చెప్పారు. గ్రామాల్లో పారిశుద్ధ పనుల పై మరో 10 రోజులలో మరొక సమావేశం నిర్వహించతనన్నారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరును పరిశీలిస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పనిచేయలేని వాళ్లు వాలంటరీగా వెళ్లిపోవాలని సున్నితంగా హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరు పై ఎప్పటికప్పుడు దృష్టిసారిస్తానని, బాధ్యతాయుతంగా పనిచేసే కార్యదర్శులకు తమ వంతుగా సహకరిస్తానని చెప్పారు. మునుగోడు నియోజకవర్గం ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, మునుగోడు ప్రత్యేక అధికారి మురళి, మునుగోడు ఎంపీడీవో పూజ, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - మండల వైద్యాధికారి స్రవంతి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం చేతులు ఏ విధంగా కడుగుకోవాలని చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఆసియా జబిన్, హెచ్ఈఓ శ్రీనివాసులు, సూపర్వైజర్ సైదయ్య, హెల్త్ అసిస్టెంట్ వీరమ్మ, వెంకటరమణ, ఆశాలు కవిత, భాగ్యలక్ష్మి, పాఠశాల సిబ్బంది అమృత తదితరులు పాల్గొన్నారు.



# బీర్ల అయిలయ్య ఖబర్దార్



- కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు
- స్వెక్షా బాధితులపై ఎమ్మెల్యే బీర్ల స్పందించాలి
- త్వరలో బాధితులతో ధర్నా
- కాంగ్రెస్ కార్యకర్తల్లా పోలీసుల వ్యవహారం
- బీర్ల అయిలయ్యపై విరుచుకు పడ్డ బీర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య.

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కేటీఆర్, కేసీఆర్ పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య ఫైర్ అయ్యారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఒక్కనాడు జై తెలంగాణ అనని బీర్ల ఐలయ్య, ఉద్యమ నేత కేసీఆర్ ను నిందించడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. నీకు ఎమ్మెల్యే హోదా వచ్చిందంటే అది కేసీఆర్ పుణ్యమేనని గుర్తుంచుకోవాలన్నారు. రూ. కోట్లు వెచ్చించి యాదగిరిగుట్టను కేసీఆర్ అభివృద్ధి పరిస్తే ఇప్పుడొచ్చి కోట్ల అభివృద్ధి మీ బందువులతో చేయిస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా గుట్టకు రూపాయి కేటాయించకపోవడం దారుణమని అన్నారు. స్వెక్షా వెంచర్ లో మీరు చేసిన అక్రమాలు త్వరలో బయటకు తీస్తామని తెలిపారు. ఎంతో మంది అమాయకులు స్వెక్షా వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి, అవి దొరకక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. త్వరలో బాధితులతో గుట్టలో ధర్నాకు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పోలీసులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణా తల్లి విగ్రహం వద్ద షెడ్డుల నిర్మాణాన్ని అడ్డుకున్న బీఆర్ ఎస్ కార్యకర్తలపై థర్డ్ డిగ్రీ ప్రదర్శించిన పోలీసులను సస్పెండ్ చేయాలని కోరితే స్పందన లేదన్నారు. వారిని చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదన్నారు. బీర్ల ఐలయ్య తన ఇంట్లో రేవంత్ రెడ్డి ఫోటో కాదు, కేసీఆర్ ఫోటో పెట్టుకుని పూజించాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పెరబోయిన సత్యనారాయణ, కో అప్షన్ సయ్యద్ బాబా, మిట్ట వెంకటయ్య, వార్డు అధ్యక్షుడు చిత్తర్ల బాలయ్య, అరే శ్రీదర్, కల్వకొలన్ శతీష్ భట్ట్, కన్న రాజు, తాళ్ళ రాజేశ్వర్ రెడ్డి, చిరంజీవి, నిమ్మనగోటి మల్లేష్, ఆకుల రాజశేఖర్, బిట్టు వెంకటేష్, మధుకర్, హాజేజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సమస్యల పై

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సమస్యలపై సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యలను అసెంబ్లీలో మాట్లాడవలసిందిగా కోరినారు. తప్పకుండా మీ యొక్క సమస్యలను అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని, ఈ ప్రభుత్వంలో ఖచ్చితంగా మీకు న్యాయం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందపాక నాగరాజు, జిల్లా మెసెంజర్‌ల సంఘం గౌరవ అధ్యక్షులు భీమరాజు సాయిలు, వి.ఇందిర ఐఇఆర్‌పి, సీ.హెచ్. ఇందిరమ్మ డే వ్యాచ్ మెన్, బి.మంగమ్మ హెడ్ కుక్, ఆర్.అలివేలు అటెండర్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరి గుట్ట పుణ్య క్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్ర నామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొన సాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 13,59,707.

# ఆగస్టు 9న చలో ఢిల్లీకి మాదిగలు తరలిరావాలి

## తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు చింతాబాబూ మాదిగ



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆగస్టు 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం కోదాడ పట్టణంలోని హరిజనవాడలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఏబిసిడి వర్గీకరణకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆగస్టు 9న మహా ధర్నా జరుగుతున్నట్టు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాడు సుష్మా స్వరాజ్ వర్గీకరణ చేపడతామని చెప్పి పది సంవత్సరాలు గడిచాయని, ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ మాదిగల సభను ఏర్పాటు చేసి కమిటీ వేస్తామని చెప్పి నేటికీ వర్గీకరణ పట్ల అతీ,గతి లేదన్నారు. మాదిగలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అన్నారు. రానున్న పార్లమెంటు సమావేశాల్లోవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాలఅబ్రహాం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ,మండలా అధ్యక్షులు కందుకూరి. నాగేశ్వరరావు, బోలె పోగు స్వామి, పిడమర్తి. బాబురావు, బొల్లె పోగు కాశి, పాముల శ్రీను, అనిల్, కుడుముల రాము, బచ్చలకురి యాకోబ్ మనోజ్, కందుకూరి రమేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో

# తహసిల్దార్‌కి వినతి పత్రం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పట్టణం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకి బీసీ డిక్లరేషన్ అమలు చేయయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బీసీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కంగ్రెస్ పార్టీ ఏ రోజు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుంది అని ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మందోజు నరేష్ గారు విమర్శించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శ జిల్లా బాను చందర్, బీజేవైఎం ఉప అధ్యక్షులు వాల్మీకి అజయ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు దొమ్మాట ప్రభాకర్, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి, రంగా సత్యం, జవహర్, ఆలేటి కర్ణ, సుడుగు రాజిరెడ్డి, గంట నరేష్, దొమ్మాట నరేష్, గోపాల ప్రవీణ్, పగిడిపల్లి రాము, సుధగాని శివ శివరాత్రి శ్రీశైలం, కాలూరి విజయ్, పోకల రము, తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ



డిక్లరేషన్‌ను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపి స్తూ సోమవారం తుంగతుర్తి తాసిల్దారుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ కామారెడ్డి ఎన్నికల సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చినారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని ఇప్పటివరకు పెంచలేదని అన్నారు. బీసీ సబ్ ప్లాన్‌కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హొదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకో లేదని ఆరోపించారు. కార్యక్రమంలో గడ్డం ఉప్పలయ్య, ఉప్పుల లింగయ్య, రాఫీక్, నాగయ్య, వెంకన్న, కత్తుల నరేష్, పూసపెల్లి శ్రీనివాస్, బొంకూరి నవీన్, లింగ స్వామి, మనోజ్, కాశయ్య తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**నల్గొండ అర్బన్ :** రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా పిలుపు మేరకు నల్గొండ జిలాలలోని అన్ని మండల కేంద్రాలలో తహసిల్దార్‌కు రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ వెంటనే చేపట్టాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అందులో భాగంగా నల్గొండలోని తహసిల్దార్ కార్యాలయంఓ ఆర్ఐ గౌస్‌కి వినతిపత్రం అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ బిసీ డి క్లరేషన్, వెనుకబడిన కులాలకు ఉపాధి, అన్ని రంగాలలో 42 శాతం కల్పిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం బిసీ డిక్లరేషన్ చేయకుండా బి.సి. కులాలలకు ఎలాంటి అవకాశాలు, సౌకర్యాలు, అవసరాలు చూపించకుండా నిద్రమత్తులో ఉన్న ఈ ప్రభుత్వాన్ని బిజెపి ఓబీసీ మోర్చా బీసీల పక్షాన పోరాడుతూ ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఇంచార్జీ ఆకారం ర మేష్, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, పెరిక మునికుమార్, గడ్డం మహేష్, తదితరులు పాల్గొన్నారు.




**చండూర్ :** ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్‌కు



ముందు బీసీ డిక్లరేషన్‌ను వంద రోజులలో పూర్తి చేస్తానని అధికారంలోకి వచ్చి నేటికి ఏడు నెలలు కావొస్తుందని కానీ బీసీ కులాలకు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి నెరవేర్చలేదు కావున బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు రెవిన్యూ కార్యాల యం లో తహసిల్దార్‌కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షుడు మాధగోని వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షుడు గందు శ్రీకాంత్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, పిన్నింటి, నరేందర్ రెడ్డి, భూతరాజు శ్రీహరి, మాధగోని నాగార్జున, తలకమ్మల శ్రీధర్, శ్రీను, బొబ్బిలి శివ పాల్గొన్నారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే

# బిఆర్ఎస్ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుంది

### - రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్

### - ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా రైతు ఋణ మాఫీని విడుదల చేయాలి

### - చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు భీమాను వెంటనే విడుదల చేయాలి

మునుగోడు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే బిఆర్ఎస్ పార్టీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుందనీ అని రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా రైతు ఋణ మాఫీని విడదల చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో రావడం కోసం అన్ని అబద్ధాలు చెప్పి 420 హామీలు ఇచ్చిందని విమర్శించారు. 6 గ్యారంటీల పేరుతో మోసం చేసిందని ఎద్దేవా చేశారు.ఏక కాలంలో 2 లక్షల ఋణ మాఫీ చేస్తామని చెప్పి ఒక లక్ష రూపాయలు ఋణ మాఫీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు బంధు స్థానంలో రైతు భరోసా పేరుతో కౌలు రైతులకు కూడా ఇస్తామని చెప్పి ఇంత వరకు రైతు భరోసా అమలు చేయకుండా రైతులను నిండా ముంచుతున్నారని ఆరోపించారు. ఒక లక్ష రూపాయలు ఋణ మాఫీ గొప్పగా సంబరాలు చేసుకోసుకోవడం హాస్యస్పదంగా ఉంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఋణ మాఫీ విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటి వరకు ఒక విధాన పరమైన నిర్ణయం తీసుకోకుండా రకరకాల నీయమ నిబంధనలు పెడుతూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. గతంలో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ రైతులన్నకు రైతు బంధు రైతు, భీమాను అమలు రైతు బాంధవుడుగా నిలిచారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 6 మండలాల పరిధిలో సుమారుగా రైతులకు 16 వేల కోట్లు ఋణ మాఫీ జరగాలన్నారు. కానీ ఇప్పటికీ 9 వేల కోట్లు ఋణ మాఫీ జరగలేదన్నారు. ప్రతి రైతుకు ఋణ మాఫీ జరుగకుండా సవాలక్ష సందేహాలు పెడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇది ప్రజా పాలన కాదని రైతులను నయవంచన చేసే ప్రభుతం లాగ ఉన్నదనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బేషరతుగా 2 లక్షలు రుణం మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోలగోని సైదులు గౌడ్, మారగోని అంజయ్య, ఎడవల్లి సురేష్ కుమార్, ఈద శరత్ బాబు, ఐతగోని విజయ్ కుమార్, బోయపర్తి సురేందర్, బోయపర్థీ సైదులు, పందుల సురేష్, లింగస్వామి, బండారు శ్రీనివాస్ కురుమ, జిల్లా సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తులం బంగారం ఎప్పుడిస్తారు...?

### ముసలమ్మకు, ముసలయ్యకు పెన్షన్ ఎక్కడ

### వలస కూలీలుగా రైతులు

### 63 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తులం బంగారం ఎప్పుడిస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొత్తగా పెళ్ళైన వారు తులం బంగారం వస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూశారని కానీ వారి ఆశలు ఆశలుగా మిగిలిపోయాయన్నారు. రైతులు నాట్లు వేస్తున్నా నేటికీ రైతు పెట్టుబడి సాయం అందలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయంలో పెన్ పహాడ్ మండలం సస్యశ్యామలంగా ఉందని నేడు ఈ ప్రభుత్వ హయంలో మండలం మొత్తం బీడు భూములుగా మారిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయంలో తమ పొలాల్లో దర్జాగా బతికిన రైతులు నేడు వలస కూలీలుగా మారి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. అమలు కాని వాగ్దానాలన్ని ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఓకె ఇంట్లో ముసలమ్మకి, ముసల్లయ్య ఇద్దరికీ పెన్షన్ ఇస్తానని అని చెప్పి దాని ఉసే లేదన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలో 61 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ఇద్దరికీ షాదిముబారక్ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మది భిక్షం, మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, నాయకులు బిట్టు నాగేశ్వరరావు, నాయకులు జూలకంటి వెంకటరెడ్డి, ఉర్లకొండ రాధాకృష్ణ, చెన్ను శ్రీనివాసరెడ్డి, నెమ్మది నగేష్, భూక్య రవీందర్, మామిడి వెంకన్న, రామినేని కృష్ణయ్య, మామిడి సుధాకర్, మీసాల లచ్చయ్య, మామిడి వెంకన్న, పేర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోను కలిసిన ఈదుల గండి గ్రామ బాధితులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : కిష్టారాయనపల్లి ప్రాజెక్ట్ ముంపున గురైన ఈదుల గండి గ్రామ బాధితులు మాకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఇంటి స్థలాలు ఇవ్వగలరని దేవరకొండ ఆర్‌డిఓకి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. నేరటి వెంకటయ్య, గొడ్డేటి రమేష్ యాదగిరి, కిష్ట య్య, శ్రీను, నగేష్, యాదయ్య అంజయ్య, భాస్కర్ భద్రయ్య శ్రీని వాస్, విష్ణు, ఏర్పుల యాదగిరి తదితరులు ఉన్నారు.



సూర్య



# గాయత్రి స్కూల్లో ఘనంగా దాశరథి జయంతి

వలిగొండ మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని గాయత్రి స్కూల్లో మహాకవి దాశరథి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధా మాట్లాడుతూ తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి చాటిన మహనీయులు, సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్యుల వారి శత జయంతి నేడు. పద్యాన్ని ఆయుధంగా మలిచి పీడిత ప్రజల పక్షాన పోరాడిన యోధుడు దాశరతి, తన రచనలతో తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచి తెలంగాణ బిడ్డల్లో ఉద్యమస్ఫూర్తిని నింపిన మహాకవి అన్నారు. కార్యక్రంమలో యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐఐటి ఖరగ్ పూర్ నందు సీటు సాధించిన సన్‌షైన్ విద్యార్థి

చండూర్ మేజర్ న్యూస్ః ఇటీవల భారత కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ప్రకటించిన ఐఐటి జెఈఈ మెయిన్స్ నందు సన్‌షైన్ విద్యార్థి కడారి వినయ్ దేశవ్యాప్తంగా 1604వ ర్యాంక్ సాధించి ఐఐటి ఖరగ్‌పూర్ నందు సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా వినయ్‌ని పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, మాట్లాడూత పాఠశాల స్థాయిలోనే ఐఐటి విద్యను బోధించడం ద్వారా ఇటువంటి ఫలితాలను సాధించవచ్చని, మారుమూల గ్రామీణ ప్రాంతమైన నెర్మట విద్యార్థి కడారి వినయ్‌ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోటి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, తండ్రి కడారి నర్సింహా, అధ్యాపకలు పాల్గొన్నారు.

# భువనగిరిలో 5వేల మంది విద్యార్థులతో మహర్యాలీ, రాస్తారోకో

## – పల్లగొర్ల మోదీరాందేవ్

భువనగిరి మేజర్‌న్యూస్ఃవిద్యార్థుల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో సుమారు 5వేల మంది విద్యార్థులతో భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు మహర్యాలీ,రాస్తారోకోను నిర్వహించారు.ఈ సందర్బంగా మోదీరాందేవ్ మాటలాడుతు రానున్న బడ్జెట్‌లో విద్యారంగాన్నికి 20శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వంను డిమాండ్ చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసిన రూ။7వేల కోట్ల స్కాలర్‌షిప్ ఫీజు బకాయలను అధికారంలోకి వచ్చిన వెంటనే 100రోజులలో తీర్చుతామని చెప్పి నేడు రాష్ట్రంలో ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ విగ్రహలు తప్ప పేదల జీవితాలు ఏమి మారలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టె బడ్జెట్‌లో కొఠారి కమిషన్ ఆధారంగా 20శాతం నిధులుకేటాయించాలని అన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50లక్షల ఉద్యోగాలను భర్తి చేయాలని,ఎన్నికల ముందు నిరుదోయగులను ఊరుఊరు తిప్పి నేడు వారి సమస్యలను పటించుకోవడంలేదు అని అన్నారు.టి.ఎస్ నుండి టీజీకి పేరు మార్పుకు రూ။2700కోట్లు ఉంటాయి,మిషన్ కాకతీయలకు,లక్షల కోట్లు ఉంటాయి గాని ,విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాలను ఇస్తానికి డబ్బులు లేవని చేతులు దులుపుకుంటున్నారని తెల్పారు.ప్రభుత్వ సంక్షేమ భవనాలకు స్వంత భవనాలు ఉండవు అని కాని అద్దె భవనాలలో పెచ్చులుడుతు,మౌళిక వసతులు అసలు ఉండవు అని అన్నారు.జాతీయ అధ్యక్షులు విద్యార్థుల ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా కొట్లాడి జీవో పెట్టిస్తే నేడు అ జీవోను అమలు చేయడంలేదని అన్నారు.రాజకీయంగా ,ఆర్థికంగా ఎస్సీ,ఎస్టీ,బీసీలు ఎదగకుండ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వ బకాయి ఫీజులను చెల్లించాలని, ఉద్యోగ ఖాళీలను భర్తి చేయాలని, జనాభ ప్రకారం ఎస్సీ, ఎస్టీ,బీసీ కులాలకు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను పెద్ద ఎత్తున్న నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహశివలింగం,మణికంఠ గౌడ్,వట్టెం మధు,నితీష్ కుమార్, నుచు మహేష్,నవీన్,సిద్దు,ఆకాశ్,సతీష్,రమేష్, శ్రీకాంత్, మనోజ్, ఎంప్రకాశ్, బింగి దీపక్,రమాదేవి,మానస,సుప్రియ పాల్గోన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

గరిడేపల్లి మేజర్ న్యూస్ః ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి ఎస్సై సైదులు మండల కేంద్రంలోని కస్తుర్భా గాంధీ పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాలపై పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై సైదులు మాట్లాడుతూ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలకు ఇతరులకు తెలపవద్దన్నారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. వ్యక్తిగత వేధింపులకు 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించవద్దన్నారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం నందు కళాశాల ఎస్ఓ శైలజ, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హోంగార్డ్ సత్తయ్య, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, గురులింగం, క్రిష్ణచారి, నాగార్జున, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేసి గుంతను పూడ్చాలి

తుర్కపల్లి మేజర్ న్యూస్ః సోమవారం రోజున తుర్కపల్లి మండలంలోని మాదాపురం గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు మధ్యలో నీళ్లతో ఏర్పడిన గుంతను పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ తుర్కపల్లి నుండి ఈసీఐఎల్‌కు వెళ్లే బిటి రోడ్డు మాదాపురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల అక్కడ రోడ్డు కూడా చాల డౌన్‌గా ఉండటం వల్ల ఎప్పుడు వర్షం పడిన అక్కడ పెద్ద గుంతగా ఏర్పడి ప్రయాణికుల వాహనాలకు చాలా ఇబ్బంది కలుగుతుంది కొత్తగా తెలువని టూ వీలర్ ప్రయాణికుల వాహనాల వాళ్లు ఎంతో మంది ఈ గుంతలో పడడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ గుంత ఉన్న జాగాలో ఒక 100 మీటర్ల సీసీ రోడ్డు తగినంత ఎత్తులో వేసి వర్షం పడిన నీళ్లను డ్రైనేజీ వ్యవస్థ ద్వారా అక్కడి నుండి పైప్‌లైన్ వేసి బయలకు తీయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు తూటి వెంకటేశం కడియాల నాగులు, దేవరకొండ రాజు, గ్రామస్తులు పాముల కృష్ణ, లక్ష్మయ్య, స్వామి పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో జరిగే సిఐటియు జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోడ భాగ్య

తుర్కపల్లి మేజర్ న్యూస్ః ఈ సందర్బంగా బొడభాగ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తానని మోడీ ప్రభుత్వం చెప్పిందని, సింగరేణి బోగ్గు గనులను దేశ సంపదన అమ్ముతున్నారని విమర్శించారు. సింగరేణి బోగ్గు గనులను వేలం వేస్తున్నారని దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యకర్మంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, తూటి వెంకటేశం, కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గణేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఋణమాఫీకి ధన్యవాదములు

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : 1లక్షలోపు ఋణమాఫీ పట్ల పీఏసియస్ ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ మండల రైతులపట్ల ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. పీఏసియస్‌లో మొత్తం 835 రైతులకు 3,47,70,056 ఋణం ఉందన్నారు. ఋణమాఫీలో భాగంగా 1,09,00,254 పీఏసియస్‌లో జమచేయడం జరిగిందన్నారు. ఏకకాలంలో రైతులకు ఋణమాఫీ చేస్తామని ప్రభుత్వం 2 లక్షలవరకు కూడా ఋణమాఫీ చేయాలని కోరారు. బంగారం తాకట్టుపెట్టి తీసుకున్న లోన్‌లకు ఋణమాఫీ వర్తింపజేయాలని అన్నారు. రైతులకు సకాలంలో రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసియస్ డైరెక్టర్‌లు కొండోజు ఆంజనేయులు, గుండ్లపల్లి వెంకటేష్, మండల కేంద్రమాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్,ఇస్లావత్ భాస్కర్,లేల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీ ఆఫీసర్ జగదీష్‌రెడ్డిని కలిసిన యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు

కోదాడ, మేజర్ న్యూస్ : క్రిస్టియన్ మైనార్టీ ఆఫీసర్ జగదీష్‌రెడ్డిని యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కలిశారు. క్రైస్తవులకు చర్చి నిర్మాణాలు, చర్చి ప్రహరీ, ఇతర నిర్మాణాలకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. క్రైస్తవుల సంక్షేమ పథకాల గురించి వివరాలడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ ఫెలోషిప్ అధ్యక్షుడు వి ఏసయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్, పద్మావతి దంపతుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

కోదాడ, మేజర్ న్యూస్ : రుణమాఫీ చేసిన సందర్భంగా మంత్రి ఉత్తమ్, పద్మావతి దంపతుల ఫ్లెక్సీకి గుడిబండ గ్రామంలో పాలాభిషేకం చేశారు. వేడుకల్లో తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, ఇర్లా నర్సింహారెడ్డి, ఎండి రఫీ, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఓరుగంటి రామకృష్ణారెడ్డి, కుక్కడపు సైదులు, హసన్ అలీ, నాగరాజు, నరోత్తమరెడ్డి పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన సదస్సుకు తరలిన గిరిజన నాయకులు

కోదాడ, మేజర్ న్యూస్ : సేవాలాల్ సేన ఖమ్మం సదస్సుకు గిరిజన నాయకులు భారీగా తరలి వెళ్లారు. శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్, కో కన్వీనర్ కిషన్ నాయక్, రాథోడ్, సంజీవ్ నాయక్ పాల్గొని మాట్లాడారు.

# మోత్కూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాని కోరారు. సోమవారం ఈ మేరకు మోత్కూరుకు వచ్చిన కలెక్టర్ హన్మంత్ కె జెండగేకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు 59 కి.మీ లో ఉన్న రామన్నపేట, నల్గొండలో గాని, సూర్యాపేటలోగాని, లేదా హైదరాబాద్ ప్రాంతాలకు వె ళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని తద్వార పేద విద్యార్థులు తమ చదువులను ఇంటిర్మీడియట్ వరకే స్వస్తి చెప్పవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మోత్కూర్‌లో ఆర్టీసీ బస్సు డిపో లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన రవాణా మార్గాలు లేకపోవడంతో తమ చదువులను పదోతరగతి వరకే స్వస్తి చెప్పవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి డిగ్రీ కళాశాల, ఆర్టీసీ డిపో ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కొయ్యలకారి నరేందర్, లాధినేని సోమేశ్వర్, బయ్యని రాజు, బుంగ పట్ల యాకయ్య, దామరోజు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలు పొందాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూర్ మేజర్ న్యూస్ః విద్యార్థులు ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలు పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. సోమవారం తన నెల జీతం నుంచి లక్ష రూపాయలతో పాఠశాలలో ఏర్పాటు చేయించిన సీసీ కెమెరాలను కలెక్టర్ హనుమంతు కె జెండగేతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే పథకాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సత్ప్రవర్తనతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాలో మొదటి ప్రాధాన్యతగా ఈ పాఠశాల ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తన విద్యా వ్యవస్థ ఈ పాఠశాలలోనే మొదలైందని, రాజకీయంగా తెలంగాణ ఉద్యమకారునిగా నిబద్దతతో తన ప్రయాణం ముందుకు సాగుతుందన్నారు. తన బాధ్యతగా ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా తన వంతు సహాయంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించానని, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళ్లలా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డైనంగ్ హాల్, టాయిలెట్స్ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు విజప్తి చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. 1988–89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 50000 రూపాయలను, విశ్రాంత ఉపాధ్యాయులు మెగుళ్లపల్లి సోమయ్య 10వేలు, హైస్కూల్ టీచర్ గుమ్మి మంజుల 10 వేలు పాఠశాలకు ఇవ్వగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు స్వచ్ఛ ఆటోలు, 1 ట్రాక్టర్ ట్రాలీని ఎమ్మెల్యే కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపల్ అభివృద్దికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణకు మున్సిపల్ అభివృద్దికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమీషనర్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చేల కృషి

శాలిగౌరారం మేజర్ న్యూస్ః సమగ్ర శిక్షణ ఉద్యోగులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా తనవంతు కృషి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర శిక్షణ ఉద్యోగులు ఎదుర్కుంటున్న సమస్యలు ఎమ్మెల్యేకు తెలియజేసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తనని, జీవో అవర్‌లోనైనా కచ్చితంగా మీ అంశాన్ని లేవనెత్తుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, ఐఈఆర్‌పిల జిల్లా అధ్యక్షులు చల్లోజు శ్రీనివాస్, సిఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షులు మొలుగూరి కృష్ణ, ఉపాధ్యాక్షులు వేముల నాగయ్య, ఐఆర్పీ సంఘం నాయకులు చిత్తలూరు భిక్షం, ఎ. శ్రీనివాస్, పిటిఐ బంటు రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## – గణేష్ మాదిగా



భువనగిరి మేజర్‌న్యూస్ః ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర కమీటిలో పిలుపులో భాగంగా సోమవారం సిల్లా కలెక్టర్‌కు చిలకమారి గణేష్ మాదిగా ఆద్వర్యంలో వినతి పత్రంను ఇచ్చారు. అనంతరం గణేష్ మాదిగా మాటలాడుతు మాదిగలు గత మూడు దశాబ్దాలుగా సుదీర్గమైన అనేక రాజీకియ పార్టీలతో కలసి మద్దతును తీసుకుని ప్రభుత్వాలపై అనేక పోరాటాలను నిర్వహించాలమని,కాని ఏ ప్రభుత్వం కూడ తమ భాధలను మన్నించలేదు అని ఆవేదన వ్యక్త పరచినారు. గత ఎన్నికలలో బిజెపి అదిష్టానం అనేక రాజకీయ సభలలో తాము అధికారంలోకి వస్తే 100 రోజులలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత తీసుకు వస్తామని చెప్పారని,రానున్న పార్లమెంట్ సమావేశాలలో చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా కన్వీనర్ చింతల శంకర్ మాదిగా,కొండాపురం శ్రీనివాస్ మాదిగా,సిల్వేర్ ఆశోక్ మాదిగా, కాశపాక ఎల్లయ్య మాదిగా,పల్లెర్ల స్వామి మాదిగా, నరేష్ మాదిగా పాల్గోన్నారు.

# మూసీ ప్రక్షాళన–కృష్ణా గోదావరి జలాల సాధన వేదిక

## – మాటూరి బాలరాజు



భువనగిరి మేజర్‌న్యూస్ః మూసీ ప్రక్షాళన–కృష్ణా గోదావరి జలాల సాధన వేదికను ఏర్పాటు చేసినట్టు కన్వీనర్ మాటూరి బాలరాజు తెల్పారు. ఈ సందర్భంగా మాటలాడుతు యాదాద్రిభువనగిరి జిల్లా ప్రజల సాగు,త్రాగు నీరు ,ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తున్న మూసీ జలాల ప్రక్షాళన చేసి కృష్ణా గోదావరి జలాలను సాధించేందుకు పోరాట వేదికను ఏర్పాటు చేసినట్టు తెల్పారు. ఈ సందర్భంగా మేధావులు,విద్యావంతులు,రైతాంగమంతా వేదికలో కలసి రావాలని కోరారు. ఆగస్టు నెలలో పిల్లాయిపల్లి కాలువ,బునాదిగాని కాలువ,భీమలింగం కాలువ,ధర్మారెడ్డి కాలువ,ఆసిఫ్ సహర్ కాలువల పరిధిలో పెద్ద ఎత్తున్న సదస్సులు నిర్వహించి ప్రజా పోరాటాన్ని నిర్వహిస్తామని తెల్పారు.

# మృతి చెందిన కుటుంబానికి బియ్యం పంపిణీ

## – ఆవుల యేసు యాదవ్

చౌటుప్పల్ మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిదిలోని కోట్ల సుధాకర్ తండ్రి కోట్ల వెంకటయ్య మరణించడంతో విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామార్శించినారు. అనంతరం క్రీ॥శే॥ ఆవుల రాములు రాములమ్మ జ్ఞాపకార్ద 100కిలోల సన్న బియ్యంను అందించారు. ఈ కార్యక్రమములో ఆవుల యేసు యాదవ్,తిరుపతి,రవీందర్,ఎస్.కే.జానిబాబు,పల్చని సత్యం,ఎ.జాన్,రాకేశ్ రెడ్డి,ఉడత రామలింగం,రెహమాన్,ఆవుల రాజు పాల్గోన్నారు.



# మొక్కలను నాటిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : వనమహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి మాటలాడుతు త్వరలో ఈ గురుకుల పాఠశాలను ప్రణాళిక బద్దంగా అబివృద్దికి తన వంతు కృషి చేస్తానని తెల్పారు. పిల్లలతో మాటలాడుతు వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో మున్సిపాల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలసి మొక్కలను నాటినారు.

# బీఆర్ఎస్ నాయకులకు ఆలేరు నియోజకవర్గ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన బుద్దిరాలే!!

## తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః గత శాసన సభ ఎన్నికలలో ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్ది గొంగిడి సునితను చిత్తు చిత్తుగా ఓడించి ఇంటికే పరిమితం చేసిన ఆలేరు ప్రజలు. అయిన ఆలేరు నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా "నేను ఉన్నాను"అనే గొప్ప మనిషి ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను విమర్శించే స్దాయి నీకు లేదు అని ఆలేరు కాంగ్రెస్ నాయకులు,తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎరుకల వెంకటేశ్ విమర్శించారు. అసలు బీర్ల అయిలన్నను వివర్శించే స్దాయి గాని,హక్కుగాని గొంగిడి సునితకు లేదు అని అన్నారు. గత ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన సిగ్గు రాలేదని అన్నారు. నిత్యం ప్రజల వెంట ఉండే నాయకుడు బీర్ల ఐలయ్య అని,నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక భూమికను పోషిస్తున్న ప్రజల మనిషి అని అన్నారు. ప్రజలు ఛీ కొట్టిన అడప దడప ప్రెస్ మీట్ పెట్టె మీరు ప్రెస్ మీట్‌లకే ప్రజలు మిమ్ములను అంకితం చేస్తారని ఎద్దవచేసారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అమలు చేస్తున్న "ఆరు గ్యారంటి"పథకాలను ఆలేరు నియోజక వర్గంలో ప్రతి ఒక్కరి అందేలా చూస్తున్నారని అది బీర్ల ఐలయ్య ప్రజా నాయకుడికి ఉన్న మమకారం. దేశ చరిత్రలోనే రైతులకు ఒకే సారి రూ॥2లక్షల రైతుల రుణమాఫీ చేసిన దమ్మున నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని అన్నారు. గత 10 సంవత్సరాలు ఆలేరు అబివృద్దిని గాలికి వదిలేసారని తెల్పారు. ఇక నుండి ఆలేరు నియోక వర్గం "కాంగ్రెస్ అడ్డా"అని తెల్పారు. దోచుకోవడం–దాచుకోవడం తప్ప ఆలేరును అబివృద్ధి చేసినది ఏమిలేదు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీదగాని,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీదగాని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్,ఎరుకల మహేందర్ గౌడ్,బందారపు బిక్షపతి గౌడ్ పాల్గోన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించేంతటవరకు పోరాడుదాం

## – బొట్ల శంకర్ మాదిగా




భువనగిరి మేజర్‌న్యూస్ః ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఎంఆర్‌పిఎస్ లక్ష్యం అని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్ అన్నారు. ఈ సందర్భంగా మాటలాడుతు దేశంలో ఉన్న మాదిగ మాదిగా ఉప కులాలకు న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ అని తెల్పారు. వర్గీకరణ కోసం గత 30సంవత్సరాలుగా ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యలో నిత్యం ప్రభుత్వాలపైన పోరాటాలను నిర్వహిస్తుందని తెల్పారు. గత 10 సంవత్సరాలక్రితం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వర్గీకరణ ఇవ్వకుండ అడ్డుకున్నదని,కాని గత ఎన్నికల సందర్భంగా కేంద్రంలో బిజెపి ఆదికారంలోకి వస్తే 100 రోజులలోనే ఇస్తామని మాట ఇచ్చి,నేడు మోసం చేసినదని తెల్పారు. వర్గీకరణ లేకపోవడంతో మాదిగలు రాజకీయంగా,విద్య పరంగా,ఉద్యోగ పరంగా అన్ని విషయాలలో నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్త పరిచినారు. అందుకు వచ్చే నెల–9వ తేదిన "హలో మాదిగా–చలో డిల్లీ" కార్యక్రమమును పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నట్టు తెల్పారు.

# స్వర్ణగిరి దేవాలయంలో నిత్యం 3 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం




భువనగిరి మేజర్‌న్యూస్ః స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర దేవాలయం నిత్యం భక్తులు సుమారుగా మూడు వేల మందికి అన్నదాన ప్రసాదంను అందిస్తున్నారు. ఉచిత అన్నదానంతో భక్తులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంగా తాము భుజించుతున్నామని భక్తులు తెల్పారు.

# దివిస్ పరిశ్రమకు తరలిస్తున్న నీటి అనుమతులను రద్దు చేయాలి

## – జాల మల్లేష్

చౌటుప్పల్ మేజర్‌న్యూస్ః దివిస్ కంపెనీకి తరలిస్తున్న నీటి అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరుతు ఆరెగూడెం మాజీ సర్పంచ్ జాల మల్లేష్ కలెక్టర్‌కు వినతి పత్రంను ఇచ్చారు. అనంతరం మాటలాడుతు కరోనా సమయంలో ప్రజాభిప్రాయ సుకరణ లేకుండ కంపెనీని చాలా వరకు విస్తరించడం జరిగనిదని తెల్పారు. ఇప్పటికే తమ బోరు బావులలో ,బావులలో నీరు కలుషితమైనదని తెల్పారు. గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు. మూసీ నదిలో కలుషితమైన నీటిని వదలడానికి పైప్‌లైన్‌లను ర్పాటు చేస్తున్నారని,అందుకు పంచాయితిరాజ్ శాఖ వారు జారీ చేసిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. లేనిచో ప్రజలతో కలసి పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో కౌండిన్య యువజన సంఘం అధ్యక్షులు బద్దం నరేష్ పాల్గోన్నారు.

# కరాటేలో కోదాడ కోఫోఖాన్ విద్యార్థుల ప్రతిభ

కోదాడ, మేజర్ న్యూస్ : కరాటేలో కోదాడ కోఫోఖాన్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో పలు విభాగాల్లో పతకాలు సాధించినట్లు చీఫ్ ఇన్‌స్ట్రక్చర్ ఆరె మాధవి లత పేర్కొన్నారు. క్లబ్ విద్యార్థులు సాన్విత, మణికంఠ గోల్డ్ మెడల్, మీరా, రుద్ర సిల్వర్ మెడల్, తీర్ధ, నోహిత బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వివరించారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ కన్నన్ గౌడ్, రుద్రమదేవి అకాడమీ చీఫ్ రవి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నట్లు పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## – ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండలంలోని మానాయికుంట మూసీ వాగును ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి వాగులో చెక్ డ్యాంల నిర్మాణం చేపడితే ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు పుష్కలంగా లభిస్తుందని అన్నారు. చెక్ డ్యాంల నిర్మాణంతో అడ్డగూడూరు, మోత్కూరు, శాలిగౌరారం మండలాలకు వేల ఏకరాలకు సాగు నీరు అధికంగా అంది ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారే అవకాశం ఉందని అన్నారు. మూసీ వాగులో మూడు నుండి ఐదు చెక్ డ్యాంలు నిర్మించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మరియు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కూమార్‌రెడ్డిని కలిసి త్వరలో నివేదికను అందజేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సాగు నీరు అందించేందుకు చిత్త శుద్ధితో వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీని ఇటీవలే అమలు చేసిందని దశల వారిగా రైతులందరికి రూణమాఫీ జరుగుతుందని ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. చెక్ డ్యాంల మంజూరుకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, ఈ ప్రాంత రైతుగా ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాల ప్రయత్నం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ సత్యనారాయణ, ఎడబ్ల్యూ ఈ చంద్రశేఖర్, అమర్, రాములు, సింగిల్‌విండో ‌చైర్మన్ నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లింగయ్య యాదవ్ నాయకులు చిరంజీవి, సైదులు, శీను వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు పట్టణంలో మురుగునీరు నిల్వ ఉంటే ఉపేక్షించను

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ముందుగా మరుగు నీటి నిలువ లేకుండా చేయాలనీ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మునుగోడు పట్టణంలోని పలు వీధులలో మురుగునీరు నిల్వ ఉన్న డ్రైనేజీలను ఆయన పరిశీలించారు. చుక్క వర్షం వచ్చినా నీరు నిలవకుండా కిందికి వెళ్లే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. గృహ సముదాయాల మధ్య కాలి ప్లాట్లలలో నీటి నిల్వ చేరి పందులకు, దోమలకి నిలియంగా మారడంతో ఫ్లాట్ యజమానికి ఫోన్ చేసి వెంటనే నీటి నిలువ లేకుండా చేయాలని చెప్పారు. ఇరుకుగా ఉన్న డ్రైనేజీ లను వెడల్పు చేయాలని, డ్రైనేజీల మీద కట్టడాలను కూల్చివేసి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని స్పెషల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారిలను ఆదేశించారు. స్థానిక నాయకులతో కలిసి పలు వీధుల్లో తిరుగుతూ డ్రైనేజీలను పరిశీలించి మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఎంపీడీవో కే.పూజ, మండల పంచాయతీ అధికారి కే.స్వరూప రాణి మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి, బోయ సురేష్ కుమార్, కాటం వెంకన్న, జిట్టగోని సైదులు, జాల మణి పాల్వాయి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు నిలిపివేయాలని ఎమ్మెల్యేను కలిసిన ఆలయ ఉద్యోగులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో పనిచేసే సిబ్బంది సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో కలిసి దేవస్థానం ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు, ఏఈఓలు, పర్యవేక్షకులు, సిబ్బంది కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో ముఖ్యమంత్రితో చర్చించి తగు న్యాయం చేస్తానని అన్నారు. ఉద్యోగులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేసి ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దూశెట్టి కృష్ణ, సుధాకర్, సురేందర్ రెడ్డి, బాలాజీ నాయక్, వెంకటేష్, రాకేష్ రెడ్డి, మందస్వామి, డి.నరేష్, శేషాచారి, నగేష్, దూశెట్టి కృష్ణ, సురేందర్ రెడ్డి వెంకటేష్ డి.నరేష్, బాలాజీ నాయక్ మందస్వామి రాకేష్ రెడ్డి నగేష్ సుధాకర్ శేషాచారి తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరం శివ లింగాన్ని పూజించిన గుండు వెంకటేశ్వర్లు




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గురుపౌర్ణమి సందర్భంగా నల్గొండ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు మహబూబ్‌నగర్ జిల్లాలోని రామేశ్వరంలో ఉన్న పుట్టు లింగానికి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.హెచ్.వెంకన్న పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు.

# దరఖాస్తుల ఆహ్వానం

నిడమనూర్, మేజర్‌న్యూస్ ః నిడమనూర్ కేజీబీవీ పాఠశాలలో సహాయ వంటమనిషి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో బాలునాయక్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు అందజేయాలన్నారు. ఏడవ తరగతి పాసైన స్థానిక మహిళలకు ప్రాధాన్యత నిస్తామన్నారు. వయస్సు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్నవారు పోస్ట్‌కు అర్హులన్నారు. ఈ నెల 27వ తేదీలోపు ఆధార్‌కార్డ్, ఏడవ తరగతి మార్కుల మెమో, స్టడీ కండక్ట్, కులము, ఆదాయ పత్రాలతో మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ఎస్సీ, బీసీ వసతి గృహాలకు సొంత భవనాలు కరువు

## చినుకు పడితే ఎస్సీ హాస్టల్ చిత్తడి చిత్తడి

## సరైన టాయిలెట్‌లేక సులబ్ కాంప్లెక్స్‌ను తలపిస్తున్న వైనం

## పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు – స్పందించని అధికారులు

## హాస్టల్‌కు పంపించాలంటే భయభ్రాంతులకు గురరవుతున్న తల్లిదండ్రులు





మర్రిగూడ మేజర్ న్యూస్ః మండలంలో ఉన్న ఎస్సీ, బీసీ వసతి గృహాలు కొన్న సంవత్సరాలుగా ప్రైవేట్ బిల్డింగ్‌లోనే అధికారులు కొనసాగిస్తున్నారు. వాటికి ప్రభుత్వ స్థలాలు కేటాయించారని చెప్పుకొస్తున్న అధికారులు అరకొర పేపర్లను చూపించి నె ట్టుకొస్తున్న పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఎస్సీ వసతి గృహం డబుల్ రోడ్డుకు పక్కనే ఉండడంతో పిల్లలు రోడ్డును దాటే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వర్షాకాలం చినుకు పడితే ఆ హాస్టల్ వెనుక భాగం చిత్తడి చిత్తడిగా మారిపోతుంది. గత నాలుగు సంవత్సరాలుగా విరిగిపోయిన రేకుల తోటి పూర్తిస్థాయిలో ప్లాస్టింగ్ లేక ఫంగస్ చేరుకొని అది స్నానాల గదా లేక సులబ్ కాంప్లెక్స్ అనే విధంగా అస్తవ్యస్తంగా ఉన్నా గానీ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రశాంతమైన వాతావరణంలో చదవాల్సిన బాల్యం బిక్కు బిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితి ఉంది. ఈ హాస్టల్ వాతావరణం చూసి పిల్లలను ఇక్కడ చేర్పించాలంటే వెనుకంట వస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనిపై సరైన చర్యలు తీసుకోవాలని మేధావి వర్గం హెచ్చరిస్తోంది.